# ANDHRAPRADESH TEACHERS' FEDERATION (APTF)


Reg. 1938

H.No. 1-1-230/21, 1st Floor, Aravind Store Lane, Chikkadapally, Hyderabad - 500 020.

| President : | Hon' President : | Gen. Secretary : |
| --- | --- | --- |
| **A. Sadasiva Rao** | **K. Subba Reddy** | **G. Hrudaya Raju** |
| Cell : 9440152332 | Cell : 94403516 / 83 | Cell : 9059860603 |


## ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల బదిలీలు మరియు వెబ్‌కౌన్సెలింగ్ గురించి

ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల బదిలీలు అసలు జరగవేమో అనుకున్న వాతావరణంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్)తో సహా ఉపాధ్యాయ సంఘాల అవిరళ కృషి ఫలితంగా రాష్ట్రంలో ప్రభుత్వ / పంచాయితీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం జి.ఓ.నెం. 63 విద్యాశాఖ నుండి 31-8-2015న జారీ చేయటం జరిగింది. అయితే ఈ బదిలీలను ఆన్‌లైన్‌లో వెబ్‌కౌన్సెలింగ్ ద్వారా మొట్టమొదటగా నిర్వహించటం జరుగుతున్నది. బాగా పనిచేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ఉపాధ్యాయుల పనితీరును బట్టి ఎన్‌టైటిల్‌మెంట్‌పాయింట్లు (25 శాతం) వివిధ రూపాల్లో కేటాయించనున్నట్లు జి.ఓ.లో పేర్కొన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో పనితీరును పాయింట్లకు పరిగణించేటప్పుడు అవకతవకలు చోటుచేసుకునే వీలున్నది - దీనిపై ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొన్నది. ఈ విషయమై ముందస్తుగా హెచ్చరించి - ఈ బదిలీలకు కాకుండా పై సంవత్సరం జరిగే బదిలీలకు పనితీరు ప్రాతిపదికగా కూడా పాయింట్లు ఇచ్చి బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ బదిలీలతో పాటు రేషనలైజేషన్ కూడా చేపడుతున్నందున - రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే బదిలీల షెడ్యూలు విడుదలయ్యే అవకాశాలున్నాయి.

**ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల (బదిలీల క్రమబద్ధీకరణ) నిబంధనలు 2015-16, జి.ఓ.నెం. 63 ముఖ్యాంశాలు**

**వర్తింపు :**

1. ఈ నిబంధనలు ప్రభుత్వ / పంచాయితీరాజ్ పాఠశాలల్లో పనిచేసే గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ మరియు తత్సమాన కేడర్ల ఉపాధ్యాయులకు వర్తిస్తాయి. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయి.

**2. బదిలీల కౌన్సెలింగ్ :** ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవటం, ఆప్షన్ ఇవ్వటం ద్వారా బదిలీలు జరుగుతాయి. జిల్లా / జోన్‌కు సంబంధించిన బదిలీల కమిటీ బదిలీ ఉత్తర్వులను జారీ చేస్తుంది. కమీషనర్, పాఠశాల విద్య బదిలీల షెడ్యూలును విడుదల చేస్తారు.

**3. బదిలీలకు అర్హతలు :**

★ ఒక పాఠశాలలో 31-8-2015 నాటికి 5 సం॥ల సర్వీసును పూర్తిచేసుకున్న గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 8 సం॥ సర్వీసును పూర్తిచేసిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేయబడతారు. అయితే ఆగష్టు 31వ తేదీ నాటికి పదవీవిరమణకు ఇంకా 2 సం॥లోపు ఉన్నవారు ప్రత్యేకంగా కోరుకుంటే తప్ప బదిలీ కాబడరు.

★ ఆగష్టు 31వ తేదీ నాటికి 50 సం॥లోపు వయస్సు ఉన్న పురుష ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తుంటే తప్పనిసరిగా బదిలీ కావాలి.

★ బాలికల ఉన్నత పాఠశాలల్లో పనిచేసేందుకు మహిళా ఉపాధ్యాయులు లభించని పక్షంలో 50 సం॥ల వయస్సు దాటిన పురుష ఉపాధ్యాయులను సదరు పాఠశాలల్లో నియమించే అవకాశం ఉంటుంది.

★ 31-8-2015 నాటికి ఒక పాఠశాలలో కనీసం 2 సం॥ల సర్వీసును పూర్తిచేసిన ఉపాధ్యాయులు బదిలీ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

★ రేషనలైజేషన్‌కు గురి అయిన ఉపాధ్యాయులు - పాఠశాలలో వారు చేసిన సర్వీసుతో సంబంధం లేకుండా బదిలీ కౌన్సెలింగ్‌లో పాల్గొనవలసి ఉంటుంది.

★ 8 సం॥ సర్వీసును పూర్తిచేసిన యన్‌సిసి ఆఫీసర్లు సదరు యూనిట్ ఉన్న పాఠశాలకు బదిలీ కావలసి ఉంటుంది. ఖాళీలేని పక్షంలో వారిని యన్.సి.సి. యూనిట్ లేని పాఠశాలకు బదిలీచేస్తే సదరు పాఠశాలలో సదరు యూనిట్‌ను ప్రారంభించాలి.

★ బదిలీలన్నీ ప్రస్తుత యాజమాన్యంలోనే జరుగుతాయి. ఏజన్సీనుండి ఏజన్సీ మరియు మైదాన ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి బదిలీలు జరుగుతాయి.

★ ఉర్దూను ప్రథమ భాష / ప్రధాన భాషగా చదివిన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులకు ఉర్దూ పాఠశాలలకు ప్రాధాన్యతనిస్తారు.

**ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు :**

★ 31-8-2015 నాటికి పనిచేసిన ప్రాంతం ప్రాతిపదికపై ప్రతి ఒక సం॥ సర్వీసుకు ఈ విధంగా పాయింట్లు ఉంటాయి.

| | |
| --- | --- |
| కేటగిరి -1 : 20% HRA ప్రాంతం | 1 పాయింటు |
| కేటగిరి -II : 14.5% HRA ప్రాంతం | 2 పాయింట్లు |
| కేటగిరి -III : 12% HRA ప్రాంతం | 3 పాయింట్లు |
| కేటగిరి -IV : అన్ని కాలాల్లో రోడ్ మార్గం లేని 12% HRA ప్రాంతం | 5 పాయింట్లు |

అన్ని కాలాల్లో రోడ్డు మార్గంలేని కేటగిరి -4 ఆవాస ప్రాంతాల జాబితాను పంచాయితీరాజ్ శాఖను సంప్రదించిన మీదట జిల్లా కలెక్టరు ప్రకటిస్తారు.

★ 31-8-2015 నాటికి ఒక ఉపాధ్యాయుడు అన్ని కేటగిరి పోస్టులలో చేసిన మొత్తం సర్వీసుకుగాను ప్రతి పూర్తి సంవత్సరం సర్వీసుకు 0.5 పాయింటును కేటాయిస్తారు.

**5. పనితీరు ఆధారంగా :**

| | పాయింట్లు |
| --- | --- |
| జాతీయ / రాష్ట్ర ఆ వార్డు పొందిన వారికి (ఈ సౌకర్యం 8 సం॥ ఒకసారి మాత్రమే) | 5 |
| ★ గడచిన 2 సం॥లలో విద్యార్థుల నమోదును గత సం॥కంటే 10-20% పెంచినందుకు | 2 |
| ★ సం॥ వారీగా విద్యార్థుల హాజరు 95% పైగా | 2 |
| 90% - 95% | 1 |
| ★ విద్యార్థులను శతశాతం (100%) ప్రభుత్వ పాఠశాలలో చేర్చినందుకు 5 నుండి 6వ తరగతి, 7 నుండి 8, 8 నుండి 9 | 3 |
| ★ AAS 2015లో 80% పిల్లలు A మరియు A+ గ్రేడ్ సాధించి ఉంటే | 2 |
| 70% నుండి 79.99% మందికి B+ గ్రేడ్ పొందితే | 1 |
| ★ SSC పరీక్షల్లో పాఠశాల సగటు ఉత్తీర్ణత 95 నుండి 100% | 2 |
| 90% నుండి 94.99% | 1 |

**వ్యక్తిగత పనితీరుకు**

| | |
| --- | --- |
| ★ గడచిన 2 సం॥లలో ప్రస్తుత కేడర్‌లో ఉపాధ్యాయుని హాజరు (మొత్తం పనిదినాలలో) 95% పైన | 3 |
| 90% నుండి 94.99% | 2 |
| ★ గడచిన 2సం॥లు ఉపాధ్యాయుని పిల్లలు ప్రభుత్వ / ఎయిడెడ్ పాఠశాలలో చదువుతుంటే (భార్యభర్తలు ఉపాధ్యాయులైతే ఒకరికి) | 2 |
| ★ గత 2సం॥లలో వివిధ రూపాల్లో పాఠశాలకు నిధులు సేకరించినందుకు | |
| 3 లక్షలకుపైన | 3 |
| 2 నుండి 2.99 లక్షలు | 2 |
| 1 నుండి 1.99 లక్షలు | 1 |


APTF1938
www.aptf1938.org

★ SSC లో సంబంధిత సబ్జక్టులో ఉత్తీర్ణత

100%కు — 3

90% మరియు ఆ పైన — 2

★ వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్విజ్ మొ॥ వాటిలో జిల్లా మరియు రాష్ట్రస్థాయిపోటీలో విద్యార్థులు పాల్గొన్నందుకు (సంబంధిత ఉపాధ్యాయునికి ప్రధానోపాధ్యాయునికి) — 3

★ విద్యార్థులు క్రీడల పోటీల్లో పాల్గొన్నందుకు (పి.ఇ.టి. మరియు ప్రధానోపాధ్యాయునికి )

జాతీయస్థాయి — 3

రాష్ట్రస్థాయి — 2

జిల్లా / జోన్ — 1

★ పనిచేస్తున్న కేటగిరి-4 ప్రాంతంలోనే గత రెండు సం॥లుగా ఉపాధ్యాయుడు నివసించినందుకు — 2

★ పాఠశాల స్థాయిలో స్థానికుల సహకారంతో ఇరుగుపొరుగు పాఠశాలలను కూడా ఆహ్వానించి సైన్సు ఎగ్జిబిషన్, గ్రీన్‌కోర్, ఆర్ట్స ప్రదర్శనల నిర్వహణకు (2 సం॥లుగా) — 2

**7. ప్రత్యేక పాయింట్లు (అదనపు పాయింట్లు)**

★ గుర్తింపు పొందిన జిల్లా / రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు — 10

★ అవివాహితులైన మహిళా గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు
10

★ స్పౌజ్ కేటగిరికి (8సం॥ ఒకసారి మాత్రమే) — 10

★ ఒక పాఠశాలలో 8 సం॥ సర్వీసు పూర్తిచేసిన ఎన్‌సిసి యూనిట్ నడుపుతున్న గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడికి — 10

★ ఇంగ్లీషు మీడియం పాఠశాల / సమాంతర సెక్షన్లలో బోధించుటకు ఆసక్తి గల వారికి — 5

★ ఇకపై శాశ్వతంగా గణితం బోధించేందుకు ఎంచుకున్న ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులకు — 5

**8. రేషనలైజేషన్ పాయింట్లు**

రేషనలైజేషన్‌కు గురైన ఉపాధ్యాయులకు వారు ఇదివరకు సంపాదించిన పాయింట్లకు అదనంగా (8 సం॥ సర్వీసు పూర్తిచేసిన వారు అర్హులు కారు) — 10

**9. పాయింట్లు సమానంగా వస్తే :**

ఒకవేళ ఇద్దరు ఆపైన దరఖాస్తుదారులకు ఎన్‌టైటిల్‌మెంటు పాయింట్లు సమానంగా వస్తే వారి మధ్య సీనియారిటీని ఈ విధంగా నిర్ణయిస్తారు.

★ 40%పైన 70%లోపు అన్నిరకాల అంగవైకల్యం కలవారికి ప్రాధాన్యత

★ అంతేకాకుండా కేడర్ సీనియారిటీకి ప్రాధాన్యత

★ పై నిబంధనలతో పాటుగా అభ్యర్థి పుట్టినతేదీ ఆధారంగా

**10. మైనస్ పాయింట్లు :**

★ క్రమశిక్షణా చర్యలకుగాను మేజర్ పెనాల్టీకి — 5 పాయింట్లు

మైనర్ పెనాల్టీకి — 3 పాయింట్లు

★ పదవతరగతి ఉత్తీర్ణత శాతం 30% లోపుంటే — 5 పాయింట్లు

★ పదవతరగతి ఉత్తీర్ణత శాతం పాఠశాల మొత్తంపైన 30%లోపుంటే ప్రధానోపాధ్యాయునికి, సబ్జక్టు టీచరుకు — 5 పాయింట్లు

**11. కేటగిరీల వారీ ప్రాధాన్యత :**

★ ఎన్‌టైటిల్‌మెంటు పాయింట్లతో సంబంధం లేకుండా ప్రాధాన్యత

ఎ) 70% కంటే తక్కువ కాకుండా అంగవైకల్యం కలవారు.

బి) వితంతువులు

సి) చట్టరీత్యా వేరుపడిన మహిళలు

డి) దిగువ జబ్బులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఉపాధ్యాయులు 1. కేన్సర్ 2. ఓపెన్ హార్ట్ సర్జరీ / స్టెంట్స్ వేయించుకున్నవారు 3. న్యూరో సర్జరీ 4. బోన్ టి.బి. 5. మూత్రపిండాల మార్పిడి, డయాలసిస్‌పై ఉన్నవారు. 6. వెన్నుపాము సర్జరీ 7. రక్తంలో ప్లేటిలెట్లు తగ్గినవారు.

ఇ) దరఖాస్తుదారుపై ఆధారపడిన తల్లి, తండ్రి, పిల్లలు, స్పౌజ్ మానసిక వికలాంగులై చికిత్స పొందుతుంటే

ఎఫ్) పుట్టుకతో పిల్లలకు గుండెలో రంధ్రాలుండి, సదరు వ్యాధికి చికిత్సపొందుతుంటే - సదరు చికిత్సపొందే ప్రాంతాలకు మాత్రమే బదిలీకి

జి) జువనైల్ డయాబెటీస్‌తో బాధపడుతున్న పిల్లలు గల దరఖాస్తుదారులు

**గమనిక :**

1. ఏ,డి,ఇ,ఎఫ్, కేటగిరీలకు జిల్లా / రాష్ట్ర మెడికల్ బోర్డు ధృవపత్రం జతపర్చాలి. అయితే అంగవైకల్యం కోటా కింద ఎంపికైన వారికి ఎస్.ఆర్.లోనే నమోదు చేయబడి ఉంటుంది కాబట్టి ప్రత్యేకంగా దృవపత్రం అవసరం లేదు.
2. పైన పేర్కొనబడిన ప్రాధాన్యతలు లేదా ప్రత్యేక పాయింట్లు 8 సం॥కొకసారి మాత్రమే వినియోగించుకోవాలి.
3. గతంలో ప్రాధాన్యత కేటగిరి కింద గానీ, స్పౌజ్ కేటగిరి కింద గానీ బదిలీ పొంది ఉండీ, 8 సం॥లు పూర్తికాకుంటే రేషనలైజేషన్ కింద ఇప్పుడు బదిలీ కావలసి వస్తే వారికి సదరు సౌకర్యాన్ని /రేషనలైజేషన్ పాయింట్లతో సహా ఎన్‌టైటిల్‌మెంటు పాయింట్లను ఇవ్వటం జరుగుతుంది.

హెచ్) ఇంగ్లీషు మీడియం పాఠశాలను కోరుకుని బదిలీ అయినవారు ఇకపై ఇంగ్లీషు మీడియంలో బోధించే ఉపాధ్యాయులుగానే పరిగణించబడతారు.

ఐ) గణితంలో బోధనను ఎంపిక చేసుకుని బదిలీపొందిన ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులు ఇకపై గణిత ఉపాధ్యాయులుగానే పరిగణించబడతారు.

**12. ఖాళీల ప్రకటన :**

★ ప్రస్తుతం ఉన్న అన్ని క్లియర్ వెకెన్సీలు (సెలవు వేకెన్సీలు లేవు)

★ రేషనలైజేషన్ ఫలితంగా ఏర్పడే ఖాళీలు

★ తప్పనిసరిగా బదిలీకావాల్సిన ఖాళీలు

★ కౌన్సెలింగ్ సందర్భంగా ఏర్పడే ఖాళీలు

★ ఇవికాక అప్‌గ్రేడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో తరగతిలోని విద్యార్థుల సంఖ్య 50కి మించిన సందర్భంలో టీచర్, విద్యార్థుల నిష్పత్తి ఆధారంగా ఖాళీలు.

**ఆన్‌లైన్ దరఖాస్తు :**

★ https://cse.ap.gov.in సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

★ ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే బదిలీకి పరిగణించటం జరుగుతుంది.

★ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింటును - దరఖాస్తుదారు సంతకం చేసి సంబంధిత అధికారికి అందజేయాలి.

★ తప్పనిసరిగా బదిలీ కావలసిన వారు కూడా ఆన్‌లైన్ దరఖాస్తు చేయాలి.

★ ప్రాధాన్యత కేటగిరి కింద దరఖాస్తు చేసుకునేవారు సంబంధిత ధృవపత్రాలు జతచేయాలి.

★ దరఖాస్తు అందుకున్న అధికారి తాత్కాలిక సీనియారిటీ జాబితాను అభ్యంతరాల కోసం ప్రకటిస్తారు. అభ్యంతరాలను సరిచేసిన అనంతరం ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లతో కూడిన తుది సీనియారిటీ జాబితాలను వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

★ దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఒకసారి సమర్పించిన తర్వాత అదే తుది దరఖాస్తు అవుతుంది. ఆన్‌లైన్‌లో రెండుసార్లు దరఖాస్తు చేయరాదు.

★ తప్పనిసరిగా బదిలీ కావలసిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయకపోయినా, దరఖాస్తుచేసి కౌన్సెలింగ్‌లో పాల్గొనకపోయినా మిగిలిన లభ్యమయ్యే ఖాళీకి బదిలీ చేయబడతారు.

**అభ్యంతరాలను పరిష్కరించటం గురించి :**

★ సీనియారిటీ గురించి కాని, ఎన్‌టైటిల్‌మెంటు పాయింట్లు గురించి కాని అభ్యంతరాలను ఆన్‌లైన్‌లోనేతెలియజేయాలి. తగిన సాక్ష్యాల ఆధారంగా సంబంధిత అధికారి (డిఇవో/ఆర్‌జెడి) నిర్దిష్ట సమయంలో పరిష్కరించటం జరుగుతుంది.

APTF-1938
www.aptf1938.org

★ అన్ని అభ్యంతరాలను పరిశీలించి (డిఇవో/ఆర్‌జెడి) తగు విధంగా ఉత్తర్వులు జారీ చేయాలి. ఒక వేళ అభ్యంతరం సరైనదేనని రుజువైతే సీనియారిటీ జాబితాను సరిచేసి వెబ్‌సైట్‌లో ప్రకటించాలి.

**బదిలీ కౌన్సెలింగ్ గురించి:**

★ ఉపాధ్యాయుల బదిలీలు ఎన్‌టైటిల్‌మెంట్ మరియు పనితీరు పాయింట్ల ప్రాతిపదికగానే జరుగుతాయి.

★ సీనియారిటీ జాబితాలకు, ఖాళీల ప్రకటనకు తుది రూపం ఇచ్చిన మీదట ఉపాధ్యాయులు వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ ద్వారానే ఆప్షన్‌ను ఎక్సర్‌జైజ్ చేసుకోవలసి ఉంటుంది.

★ పై విధానాన్ని పాటించటం ద్వారా ఆన్‌లైన్‌లో సంబంధించిన తుది జాబితా ఆధారంగా సంబంధిత కమిటీ పక్షాన బదిలీ ఉత్తర్వులు జారీ అవుతాయి.

**బదిలీ కమిటీలు:**

★ ప్రభుత్వ పంచాయితీరాజ్ పాఠశాలల్లో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీలు జరపటం కోసం ఆయా కమిటీలను జి.ఓ.63లో చెప్పిన విధంగా ఏర్పాటు చేయటం జరుగుతుంది.

**బదిలీ ఉత్తర్వులు జారీ చేయటం గురించి:**

★ వెబ్ ఆప్షన్ ఆధారంగా సంబంధిత కమిటీ జారీచేసిన ఉత్తర్వులను బట్టి సంబంధిత అధికారి - ఒక కేటగిరికి చెందిన ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులను ఒకే ప్రొసీడింగ్స్‌లో బదిలీపొందిన ఉపాధ్యాయుల పేర్లు,స్థానాలను అనెగ్జరు రూపంలో జతచేసి జారీచేయటం జరుగుతుంది. కాని వ్యక్తిగత బదిలీ ఉత్తర్వులను జారీచేయరాదు.

★ 8 సం॥ల సర్వీసును పూర్తిచేసిన ఉపాధ్యాయులకు అదే గ్రామ పంచాయితీలోని మరో పాఠశాలలో నియమించటం జరగదు.

★ ఒకసారి బదిలీ ఉత్తర్వులు జారీ అయిన తర్వాత సంబంధిత అధికారి లేదా కమిటీ - సదరు ఉత్తర్వులను మార్చటం కుదరదు.

★ బదిలీ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో ఉంచుతారు. సంబంధిత అధికారి కార్యాలయ నోటీసు బోర్డులోనూ ఉంచుతారు.

**రిలీవ్ కావటం గురించి:**

బదిలీ ఉత్తర్వులను అందుకున్న 7 రోజుల్లో రిలీవై, ఆమరుచటి రోజునే బదిలీపొందిన స్థానంలో విధులలో చేరాలి. అయితే రిలీవ్ కావటం అనేది ప్రస్తుత పాఠశాలలోని రెగ్యులర్ ఉపాధ్యాయుల సంఖ్యను బట్టి ఆధారపడుతుంది.

**ఉదాహరణకు:**

★ పాఠశాలలో ఒకే టీచరుంటే సబ్‌స్టిట్యూట్ లేకుండా రిలీవ్ చేయరాదు.

★ ఇద్దరుంటే ఇద్దరికీ బదిలీ అయితే జూనియర్‌ను రిలీవ్ చేయకూడదు.

★ ముగ్గురుండి, ముగ్గురికీ బదిలీ అయితే, సబ్‌స్టిట్యూట్ లేకుంటే ఇద్దరు జూనియర్ టీచర్లను రిలీవ్ చేయరాదు.

★ నలుగురుండి, నలుగురికీ బదిలీ అయితే ఇద్దరు జూనియర్లను రిలీవ్ చేయకూడదు.

★ సబ్జక్టు టీచర్లకు కూడా ఇదే వర్తిస్తుంది.

**అప్పీలు గురించి:**

★ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులపై ఆర్.జె.డి.కి, ఆర్‌జెడి జారీ చేసిన బదిలీ ఉత్తర్వులపై పాఠశాల విద్యా కమీషనర్‌కు ఉపాధ్యాయుడు బదిలీ ఉత్తర్వులు పొందిన 10 రోజుల్లో అప్పీలు చేసుకోవాలి.సదరు అప్పీలును 15 రోజుల్లో పరిష్కరించాలి. బాధితోపాధ్యాయులు అన్ని అప్పీలు మార్గాలను వినియోగించుకున్న అనంతరమే ఇతర చట్టపరమైన మార్గాలను చేపట్టాలి.

**సమీక్ష:**

★ స్వయంగాగాని దరఖాస్తు అందుకోటం ద్వారా గాని పాఠశాల విద్య కమీషనర్‌కు బదిలీ ఉత్తర్వులను సమీక్షించే అధికారం ఉంటుంది.

**తప్పు సమాచారం ఇచ్చినా, నిబంధనలను ఉల్లంఘించినా:**

★ తప్పుడు సమాచారం ఇచ్చిన అభ్యర్థులపై సదరు సమాచారం ఆధారంగా ధృవపత్రాలను కౌంటర్ సైన్ చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవటంతో పాటు, క్రమశిక్షణాచర్యలు కూడా తీసుకోవటం జరుగుతుంది.

★ జి.ఓ.లోపేర్కొన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీచేసిన సంబంధిత కమిటీ సభ్యకార్యదర్శిపై కూడా నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడతాయి.

★ బదిలీ ఉత్తర్వులు ఒకసారి జారీఅయిన తర్వాత మరియు అప్పీలు తగు విధంగా పరిష్కరించబడిన తర్వాత ఉపాధ్యాయులు సదరు ఉత్తర్వుల ప్రకారం విధులలో చేరాలి. ప్రత్యేకమైన సందర్భాలలో లేక మానవతా దృక్పథంతో అర్హమైన సెలవు మంజూరు చేయబడుతుంది. ఏ విధమైన అనధికార గైర్హాజరు అయినా "No work-No Pay"గా పరిగణించబడుతుంది.

## ఉపాధ్యాయుల బదిలీలలో వెబ్ కౌన్సెలింగ్ గురించి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఇంతకుముందున్న కౌన్సెలింగ్ విధానానికి మరింత మెరుగులుదిద్దే విధంగా 'వెబ్‌కౌన్సెలింగ్' విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనకు తెరతీసింది. దీనికంటే ముందు ఈ విద్యాసంవత్సరం మొదట్లో బదిలీల కౌన్సెలింగ్ కంటే ముందు ప్రభుత్వ స్థాయిలోనే రాష్ట్రం మొత్తం మీద కొన్ని వందలమందికి బదిలీ ఉత్తర్వులు జారీచేసి - ఇక మిగిలిన ఖాళీలకు తూతూమంత్రంగా ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ జరపాలని విద్యాశాఖలోనే ఉన్నతస్థాయిలో తలపోయటం జరిగింది. అయితే ఉపాధ్యాయ సంఘాలు ముఖ్యంగా 'ఫ్యాప్టో'లోని భాగస్వామ్య సంఘాలు విద్యాశాఖామాత్యులు దృష్టికి - టీడీపి ప్రభుత్వమే గతంలో ప్రవేశపెట్టి, విజయవంతంగా నిర్వహించి, విస్తృత ఉపాధ్యాయ లోకపు ఆదరాభిమానాలను అంతగా చూరగొన్న కౌన్సెలింగ్ విధానానికి తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వస్థాయిలోనే పెద్ద ఎత్తున బదిలీ ఉత్తర్వులు జారీ చేయబోవటం సరైంది కాదని, అప్రజాస్వామికమని తెచ్చినప్పటికీ ఆయన అంతగా పట్టించుకోకపోగా, మాకు కూడా ఆసక్తులుంటాయి గదా అన్న ధోరణిలో మాట్లాడటం జరిగిన నేపథ్యంలో సమస్యను గౌ॥ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఫ్యాప్టో నాయకత్వం తీసుకెళ్ళక తప్పలేదు. గత నెల 13వ తేదీన ఫ్యాప్టో నాయకత్వం గౌ॥ ముఖ్యమంత్రి గారిని కలసి సమస్యను వివరించిన మీదట ఆయన తక్షణం స్పందించి ప్రభుత్వ స్థాయిలో బదిలీలు జరపబోమని, ఉపాధ్యాయుల బదిలీలను కౌన్సెలింగ్ ద్వారానే జరుపుతామని పేర్కొంటూ విద్యా ప్రమాణాలు పెంచటానికి కృషిచేస్తామని ఉపాధ్యాయ సంఘాలు కూడా హామి ఇవ్వాలని కోరారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులందరూ ముక్తకంఠంతో విద్యా ప్రమాణాల పెంపుదలకు హామీ ఇన్నానే - ఉపాధ్యాయుల బదిలీలను కౌన్సెలింగ్ ద్వారానే నిర్వహించేందుకు గౌ॥ ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉండటం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఆ విధంగా 2015-16 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల బదిలీలను కౌన్సెలింగ్ పద్ధతి ద్వారానే జరగటానికి మార్గం సుగమమైంది.

ఇంతవరకు జరుగుతూ వస్తున్న ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ విధానం - ప్రక్రియ మొదలై పూర్తి కావటానికి నెల రోజులకు పైగా సమయం పట్టడం, అందువల్ల బోధన-అభ్యసన కార్యక్రమానికి ఆ మేరకు విఘాతం కలుగుతుందనే భావనతో విద్యాశాఖలోని అధికారులు 'వెబ్ కౌన్సెలింగ్' విధానం ద్వారా బదిలీలు జరపాలన్న ఆలోచనను ఉపాధ్యాయ సంఘాలతో ఇటీవల కాలంలో తరచుగా ప్రస్తావించటం జరుగుతూ వస్తున్నది. అయితే అభివృద్ధిచెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా అందిపుచ్చుకోవాలని అభిలషిస్తూనే ఏపిటిఎఫ్ లాంటి సంఘాలు కొన్ని అనుమానాలను వ్యక్తపరచటం జరిగింది. వెబ్ కౌన్సెలింగ్ పట్ల అప్పటికి ఉన్న ఖాళీల వరకే 'వెబ్ ఆప్షన్' ఇచ్చే అవకాశం బదిలీ కోరుకునే ఉపాధ్యాయునికి ఉంటుందని - ఒక ఉపాధ్యాయుడు బదిలీ కావటం వల్ల ఏర్పడే ఖాళీ (Arising Vacancy) కి ఆప్షన్ ఇచ్చే అవకాశం ఉండదని - ఇంకా అనేక సందేహాలను ఏపిటిఎఫ్‌తో సహా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వెలిబుచ్చటం జరిగింది. వెబ్ కౌన్సెలింగ్ ఆలోచనను గతంలో ఉన్నతాధికారులు ప్రస్తావించినప్పటికీ ప్రధానంగా arising vacancies ను కోరుకునే విషయంలో తలెత్తిన సమస్యపైనే గతంలో వెబ్‌కౌన్సెలింగ్ ఆలోచనను ఉపాధ్యాయ సంఘాలు అప్పట్లో తిరస్కరించాయి. ఇప్పుడు మళ్ళీ అధికారులు వెబ్‌కౌన్సెలింగ్

APTF 1938
www.aptf1938.org

విధానం ద్వారానే బదిలీలు చెయ్యటం జరుగుతుంది. ఈ సందర్భంలో తలెత్తే అనుమానాలను ఒక 'డెమో' ద్వారా నివృత్తి చేయటం జరుగుతుందని చెప్పటంతో ది.7-8-2015న ఇచ్చిన డెమోకు 'ఫ్యాప్టో' మరియు 'జాక్టో'లోని భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. 'డెమో' అనంతరం arising vacancies కు కూడా ఆప్షన్ సౌకర్యం ఉండటం, భార్యాభర్తల బదిలీ విషయంలో ఉన్న అనుమానాలను అధికారులు నివృత్తి చేయటంతో ఉపాధ్యాయ సంఘాలు - ముఖ్యంగా ఫ్యాప్టోలోని భాగస్వామ్య సంఘాలు "వెబ్ కౌన్సెలింగ్"ను స్వాగతించటం జరిగింది.

## వెబ్ కౌన్సెలింగ్

వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉపాధ్యాయుల బదిలీలు 2013లో జరిగిన బదిలీలు సందర్భంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నెం.33 విద్యాశాఖ తేది.2-5-2013 ప్రకారమే జరుగుతాయని. ఇప్పుడు జరగబోయే బదిలీలకు తగిన దరఖాస్తును, అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సదరు ఉత్తర్వుల కనుగుణంగానే రూపొందించటం జరిగిందని అధికారులు చెప్పటం జరిగింది.అయితే ఉపాధ్యాయ సంఘాల సూచనల మేరకు ఆ జి.ఓ.లో ఉన్న ఉపాధ్యాయుల పని తీరుకు సంబంధించి - 10వ తరగతి ఫలితాలు 100%, బడిఈడుగల పిల్లల నమోదు, మధ్యలో బడిమానేసే వారి (డ్రాపవుట్స్) సంఖ్యను, బడిబయట ఉన్న వారి సంఖ్యను తగ్గించటం, పాఠశాలకు క్రమం తప్పక హాజరుకావటం, విధి నిర్వహణలో నిజాయితీగా ఉండటం లాంటి వాటిని తొలగించటానికి విద్యాశాఖ అధికారులు అంగీకరించటం జరిగింది. బదిలీ కోరకు రూపొందించిన 32 అంశాల దరఖాస్తులో కూడా సంబంధిత క్రమ సంఖ్యలు 28,29లను తొలగించటం కూడా జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. అయితే అనూహ్యంగా జి.ఓ.నెం.63లో పనితీరుకు సంబంధించి అసంబద్ధమైన అంశాలను, కొలవడానికి వీలులేని అంశాలను అనేకం చేర్చటం జరిగింది. ఆ విధంగా సదరు అంశాలను బదిలీ దరఖాస్తులో కూడా చేర్చటం జరుగుతున్నది.

ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు ఆన్‌లైన్‌లో వెబ్ బేస్డ్ కౌన్సెలింగ్ ద్వారా 6 దశల్లో జరుగుతాయి. అవి

**1. ఖాళీలను చూపటం**

**2. ఆన్‌లైన్లో దరఖాస్తు చేయటం**

**3. వెబ్‌సైట్‌లో తాత్కాలిక సీనియారిటీ జాబితా ప్రదర్శన**

**4. దరఖాస్తును ఖాయం (Confirm) చేయటం**

**5. వెబ్ ఆప్షన్ ఇవ్వటం**

**6. బదిలీ ఉత్తర్వులు జనరేట్ కావటం**

I. మొదటి దశలో బదిలీ ప్రక్రియ మొదలయ్యేటప్పటికి ఉన్న ఖాళీలు, 8 సం॥ ఖాళీలు, రేషనలైజేషన్ ద్వారా ఏర్పడే ఖాళీలను పాఠశాల విద్యా కమీషనర్ వెబ్‌సైట్‌లో చూపటం జరుగుతుంది. ఒక ఉపాధ్యాయుడు బదిలీ కావటం మూలంగా ఏర్పడే (arising)ఖాళీలను ఈ దశలో చూపటం జరగదు.

II. ఈ దశలో బదిలీకోరుకునే ఉపాధ్యాయులు ఆన్‌లైన్ దరఖాస్తులో అడిగిన వివరాలు నింపటం ద్వారా - దరఖాస్తు చేసుకోవాలి. అయితే 8 సం॥లు నిండిన వారు, రేషనలైజేషన్‌లో స్థాన చలనం కలిగేవారు తప్పక దరఖాస్తు చేసుకోవాలి. ఈ దశలో దరఖాస్తు చేసుకోవటం మాత్రమే జరుగుతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవడానికి 3 రోజులు సమయం ఇవ్వబడుతుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం సదరు దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని సదరు ప్రింటుకు అవసరమైన ధృవపత్రాలను జతచేసి మండల విద్యాశాఖాధికారి / ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందచేయాలి.

III. సదరు దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలను విద్యాశాఖ అధికారులు పేర్కొన్న రీతిలో (వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయటం లేదా ఏ ఇతర పద్ధతి ద్వారానైనా) జిల్లా విద్యాశాఖాధికారికి - యం.ఇ.ఓ./హెచ్.ఎమ్. సమర్పిస్తారు.

అనంతరం సంబంధిత కేడర్‌కు చెందిన ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరి సీనియారిటీ జాబితా ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లతో సహా వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది.

సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే తెల్పడానికి అందుకు ఇవ్వబడిన సమయంలోగా సంబంధిత అధికారికి తెల్పాలి.

IV. సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను సరిచూసుకున్న అనంతరం బదిలీకొరకు ఉపాధ్యాయుడు చేసుకున్న దరఖాస్తును సదరు ఉపాధ్యాయుడు 'ఖాయం (Confirm) చేయాలి. ఉపాధ్యాయుడు తనదరఖాస్తును వెబ్‌సైట్‌లో ఖాయం చేయగానే ఆన్‌లైన్ బదిలీ దరఖాస్తులో పేర్కొన్న మొబైల్ నెంబరుకు 'ఒన్‌టైమ్ పాస్‌వర్డ్' OTP వస్తుంది.

దరఖాస్తును 'ఖాయం (Confirm) చేయగానే ఉపాధ్యాయుడు పనిచేస్తున్న పోస్టు ఎరైజింగ్ వేకెన్సీ (బదిలీ కోరుకోవటం ద్వారా ఏర్పడే ఖాళీ) జాబితాలోకి వెళ్ళిపోతుంది.

బదిలీప్రక్రియ మొదలయ్యేటప్పటికీ ఉన్న ఖాళీలు, 8 సం॥ ఖాళీలు, రేషనలైజేషన్ వల్ల ఏర్పడిన ఖాళీల సరసన - దరఖాస్తుదారులు తమ దరఖాస్తును 'ఖాయం (Confirm) చేయటం వలన ఏర్పడే ఎరైజింగ్ వేకెన్సీలు కూడా చేరతాయి.

V. ఈ దశ వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ ప్రక్రియలో అత్యంత ముఖ్యమైనది. ఇప్పుడు ఉపాధ్యాయుడు తన బదిలీకొరకు వెబ్‌సైట్‌లో 'ఆప్షన్' ఇవ్వవలసి ఉంటుంది.

★ అప్పటికి ఉన్న క్లియర్ వేకెన్సీలు, 8 సం॥ల ఖాళీలు, రేషనలైజేషన్ ఖాళీలు, 'ఖాయం (Confirm) చేయగా ఏర్పడిన (ఎరైజ్) అయిన ఖాళీలకు మొత్తంగా కలిపి అవకాశాన్ని బట్టి '199 ఖాళీలకు' 'ఒన్‌టైమ్ పాస్‌వర్డ్ (OTP) ఆధారంగా ఆప్షన్ ఇచ్చుకొనవచ్చును.

★ పై విధంగా ఆప్షన్ ఇచ్చేటప్పుడు రిక్వెస్టు బదిలీకి దరఖాస్తు చేసినవారు - ప్రస్తుతం వారు పనిచేస్తున్న స్థానానికి (దరఖాస్తును ఖాయం (Confirm) చేయటం వలన ఏర్పడిన ఖాళీకి) కూడా తప్పకుండా ఆప్షన్ ఇవ్వవలసి ఉంటుంది. అందువలన తనకు వచ్చిన ఎన్‌టైటిల్‌మెంటు పాయింట్ల ఆధారంగా సీనియారిటీని బట్టి ఆప్షన్ ఇచ్చిన ఖాళీలలో ఏ ఖాళీ లభించకపోతే తను ప్రస్తుతం ఉన్న చోటనే ఉండేందుకు వీలు కలుగుతుంది.

★ 8 సం॥లు నిండిన వారికి, రేషనలైజేషన్‌లో స్థాన చలనం ఉన్నవారికి తప్పనిసరి బదిలీ కాబట్టి వెబ్‌సైట్‌లో చూపిన అన్ని ఖాళీలకు ఆప్షన్ ఇవ్వవలసి ఉంటుంది. అంటే తమ ప్రాధాన్యత ప్రకారం ఆప్షన్ ఇచ్చిన అనంతరం 'Select all'కు కూడా ఆప్షన్ ఇవ్వవలసి ఉంటుంది.

★ సీనియారిటీ జాబితాలో తనకంటే కింద ఉన్నవారు ఖాళీ చేసిన (ఖాయం (Confirm) చేయటం వలన ఏర్పడిన (arise) ఖాళీ స్థానాలను కూడా కోరుకోవచ్చు. (గతంలో సీనియారిటీ జాబితాలో ముందు వున్నవారు ఖాళీచేసిన స్థానాలను మాత్రమే కోరుకునే అవకాశం ఉండేది).

★ సీనియారిటీ జాబితాలో తన సీనియారిటీ మేరకే - ఆప్షన్ ఇచ్చిన స్థానాలలో ఒక స్థానాన్ని పొందే అవకాశం ఉంటుంది.

★ రిక్వెస్టు బదిలీ కోరుకునే ప్రతి ఉపాధ్యాయుడు 199 ఖాళీలకు ఆప్షన్ ఇవ్వవచ్చును. (ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చును)

★ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు ఆప్షన్ ఇస్తే - సదరు ఉపాధ్యాయుడు ఇకపై ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లోనే పనిచేయవలసి ఉంటుంది. ఇటువంటి వారికి 5 పాయింట్లు అదనంగా ఇవ్వటం జరుగుతుంది.

★ ఫిజికల్ సైన్సుబోధించే ఉపాధ్యాయుడు గణితం పోస్టుకు సంబంధించిన ఖాళీకి ఆప్షన్ ఇస్తే ఇకపై గణిత ఉపాధ్యాయుడుగానే కొనసాగుతాడు.

★ వెబ్ ఆప్షన్ ఇచ్చేటప్పుడు - ఆప్షన్ ఇచ్చుకునే ఖాళీలను - ఇచ్చిన సమయంలో రెండుసార్లు మార్చుకొనవచ్చును.

VI. 'వెబ్ ఆప్షన్' కొరకు ఇచ్చిన సమయం ముగిసిన 5 రోజులలో బదిలీ ఉత్తర్వులు జనరేట్ అవుతాయి. బదిలీ కాబడిన పాఠశాల పేరు ఉపాధ్యాయుడి మొబైల్‌కు ఎస్.ఎం.ఎస్. వస్తుంది.

'వెబ్ కౌన్సెలింగ్' జరిగే క్రమంలో ఉపాధ్యాయులకు ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు 'హెల్ప్‌లైన్' నెంబర్లు ఇవ్వబడతాయి.

చదవండి! చదివించండి!!
APTF అధికార మాసపత్రిక ఉపాధ్యాయ ప్రగతి

APTF 1938
www.aptf1938.org